క్లుప్తంగా

సోయా పంట పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలం చండేగావ్ శివారులో రైతులు సాగు చేస్తున్న సోయా పంటను సోమవారం ఏడీఏ నూతన్‌కుమార్ పరిశీలించారు. సోయా పంటలను ఆశిస్తున్న తెగుళ్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు ఆయన వివరించారు. ఆయన వెంట క్లస్టర్ ఏఈవో విశాల్‌గౌడ్, రైతులు బండేరావు, శివకాంత్, సోపాన్, కలీమ్ తదితరులున్నారు.

నష్ట పరిహారం చెక్కు అందజేత



నిజాంసాగర్(జుక్కల్): కొమలంచ గ్రామానికి చెందిన శంకరంపేట రాములుకు సోమవారం ట్రాన్స్‌కో ఏఈ రూ.40 వేల చెక్కును అందజేశారు. రాములుకు చెందిన పాడి గేదె ఏడాది కిందట ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్ తగిలి మృతి చెందింది. ట్రాన్స్‌కో అధికారులు నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి రూ.40 వేలు నష్ట పరిహారం మంజూరు చేస్తూ చెక్కును పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ, నాయకులు భాస్కర్, నారాయణరెడ్డి, లక్ష్మయ్య ఉన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి



కామారెడ్డి రూరల్: పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్లను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పార్ట్‌టైం స్వీపర్ల సంఘం నేతలు డిమాండ్ చేశారు. కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ఎదుట పార్ట్‌టైం స్వీపర్లు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 64వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పెండింగ్ బిల్లులు వెంటనే ఇప్పించాలని కోరారు. కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి, చనిపోయిన స్వీపర్ల స్థానంలో వారి వారసులను నియమించాలని, విద్యార్హత ఉన్నవారికి అటెండర్‌లుగా నియమించాలన్నారు. పార్ట్‌టైం స్వీపర్లు బాలయ్య, గంగయ్య, మల్లేశం, నారాయణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సంఘాల అభివృద్ధికి కృషి చేయండి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలో గ్రామ సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని ఏపీఎం రాజిరెడ్డి సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘాలను అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. మండల సమాఖ్య అధ్యక్షులు కుంట రజిత, సీసీలు రాములు, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మాచారెడ్డి ఎంపీపీకి సన్మానం



మాచారెడ్డి: ఎంపీపీ లోయపల్లి నర్సింగరావుకు గౌరవ డాక్టరేట్ లభించిన సందర్భంగా సోమవారం ఎమ్మెల్సీ కవిత, ఎంపీ బీబీ పాటిల్ శాలువా కప్పి సత్కరించారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ మరెన్నో అవార్డులు పొందాలని కోరారు. తనను సత్కరించిన ఎమ్మెల్సీ, ఎంపీలకు డాక్టర్ నర్సింగరావు కృతజ్ఞతలు తెలిపారు.

బజాజ్ షోరూం ప్రారంభం

భిక్కనూరు: పట్టణాలకు దీటుగా పల్లెల్లో షాపింగ్ మాల్స్ ప్రారంభించడం అభివృద్ధికి సంకేతమని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. సోమవారం భిక్కనూరు మండల కేంద్రంలో సిద్ధరామేశ్వర బజాజ్ షోరూంను ఆయన ప్రారంభించారు. ఎంపీపీ గాల్‌రెడ్డి, సర్పంచ్ తునికి వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, డైరెక్టర్ పురం రాజమౌళి, ఉపసర్పంచ్ నరేష్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, బజాజ్ షోరూం యజమానులు లింగాల శ్రీకాంత్‌గౌడ్, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- కామారెడ్డి పట్టణాభివృద్ధి పనుల వివరాల వెల్లడి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

కామారెడ్డి టౌన్: కామారెడ్డి పట్టణాభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, మంత్రి కేటీఆర్ కామారెడ్డి పట్టణాభివృద్ధికి మంజూరు చేసిన రూ.45 కోట్ల నిధులలోని రూ.25 కోట్లతో ప్రస్తుతం అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు. ఇలా అన్ని అభివృద్ధి పనులకు రూ.25 కోట్లు మంజూరయ్యాయన్నారు. మిగిలిన రూ. 20 కోట్ల విడుదలకు వారంలోపు జీవో వస్తుందన్నారు. మున్సిపల్, పంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ శాఖకు వర్క్ ఆర్డర్స్ అందజేస్తామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని వివరించారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందూ ప్రియ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు కేటాయింపులు ఇలా..

- పట్టణంలో నిలిచిపోయిన ఫోర్‌లేన్, సెంట్రల్ లైటింగ్‌కు రూ.5 కోట్లు
- నిజాంసాగర్, బస్టాండ్, అంబేడ్కర్ విగ్రహం, ఇందిరాచౌక్, పొట్టిశ్రీరాములు చౌక్, సుభాస్, జేపీఎన్ చౌరస్తాల అభివృద్ధి పనులకు రూ.2.65 కోట్లు
- ఈఎస్ఆర్‌గార్డెన్ నుంచి సరంపల్లి రైల్వే గేట్ వరకు సెంట్రల్ లైటింగ్‌కు రూ.45 లక్షలు
- డిగ్రీ కళాశాల నుంచి 133 సబ్ స్టేషన్ వరకు రూ.31.50 లక్షలు
- టేక్రియాల్ వరకు రూ.27.50 లక్షలు
- కామారెడ్డి చెరువు వద్ద డీఆర్‌సీ సెంటర్ అభివృద్ధికి, పార్కింగ్‌కు రూ.5 లక్షలు
- టేక్రియాల్ బైపాస్ వద్ద వెల్‌కమ్ ఆర్చ్‌కు రూ.30 లక్షలు
- నర్సన్నపల్లి వెల్ ఆర్చ్‌కు రూ.20 లక్షలు
- అడ్లూర్ బైపాస్ నుంచి ఎస్సీ కాలనీ వరకు బీటీ రోడ్డుకు రూ.50 లక్షలు
- కళాభారతి కంపౌండ్ వాల్‌కు రూ.35 లక్షలు
- పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి అయ్యప్ప కమాన్ వరకు మురికి కాలువకు రూ.65లక్షలు
- సెంట్రల్ డివైడర్ రంగులకు రూ.15 లక్షలు
- ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ఇందిరాచౌక్ వరకు బీటీ రోడ్డు రూ.15 లక్షలు
- లింగాపూర్‌లో సీసీ రోడ్డుకు రూ.25 లక్షలు
- కేకేవై నుంచి గాంధీనగర్‌లో ఉదయ్ ఇంటి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు
- రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి ఇందిరా చౌక్ వరకు సెంట్రల్ డివైడర్‌కు రూ.1.60 కోట్లు
- విలీన గ్రామాలలో సీసీ రోడ్లు, మురికికాలువలు, కల్వర్టులకు రూ.3.25కోట్లు
- జూనియర్ కళాశాల నుంచి మెడికల్ కళాశాల వరకు రూ.50 లక్షలతో రోడ్డు పనులు
- రజక హాల్(32వ వార్డు)కు రూ.5 లక్షలు
- 14వ వార్డులో అభయాంజనేయ ఆలయానికి రూ.5లక్షలు
- సంగి కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు
- 18వ వార్డులో నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు
- లింగాపూర్ బృందావన్ ఫంక్షన్ హాల్ నుంచి టేక్రియాల్ వరకు డబుల్ రోడ్డుకు రూ.6 కోట్లు
- ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు
- 19వ వార్డులో మజీద్‌కు రూ.5 లక్షలు
- రాజానగర్ కాలనీ హనుమాన్ ఆలయానికి రూ.5 లక్షలు

క్రమబద్ధీకరించి న్యాయం చేయండి

కామారెడ్డి టౌన్: తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో చేపడుతున్న ఏఎన్ఎంల నిరవధిక సమ్మె సోమవారంతో 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. నిజాంసాగర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించి, రెగ్యులర్ పోస్టులకు వేసిన నోటిఫికేషన్, పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.బాలరాజు, ఏఎన్ఎంలు సుమలత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న ఏఎన్ఎంలు

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

సీఐటీయూ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఎన్ఎంలను క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, ఏఎన్ఎంలు కవిత, దీవెన, రేణుకా, లక్ష్మి, తదితరులున్నారు.

'తప్పుడు పత్రాలు సమర్పించిన జంటపై చర్యలు'

కామారెడ్డి టౌన్: రిజిస్ట్రేషన్ వివాహం కోసం తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించిన జంటపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌కు హిందూ సంఘాల నేతలు పటేల్ ప్రసాద్, సుధాకర్, ప్రవీణ్, రవి తదితరులు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. తప్పుడు చిరునామా, ధ్రువపత్రాలు సమర్పించి అధికారులు, ప్రభుత్వ వ్యవస్థను తప్పుదోవ పట్టించిన ఆ జంటపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాయికిరణ్, నరేష్, బంటు ప్రవీన్, చైతన్య, రాహుల్, దీరజ్ తదితరులున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న హిందూ సంఘాల నేతలు

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

కామారెడ్డి రూరల్: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఐబీడీపీఎం సుధాకర్, డీపీఎం వకులా ఆకాంక్షించారు. సోమవారం కామారెడ్డి మండల సమాఖ్య కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబాలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలకు వివిధ రకాలుగా అప్పుల రూపంలో డబ్బు ఇస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బై లా సవరణ గురించి, ఎస్ఎస్‌జీ స్థాయి నుంచి జిల్లా సమాఖ్య స్థాయి వరకు సంస్థల బలోపేతానికి ప్రతి సభ్యురాలు కృషి చేయాలన్నారు. 2022-23 సంవత్సర ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా రాధ శ్రీకారం గ్రామ సంఘం (చిన్నమల్లారెడ్డి), ఉపాధ్యక్షురాలిగా సత్తెమ్మ(నర్సన్నపల్లి), కార్యదర్శిగా గోదావరి(శాబ్దిపూర్), తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అనంతరం మాడల్ మండల సమాఖ్య కార్యక్రమాలపై చర్చించి అమలు చేయాల్సిన అంశాలపై తీర్మానం చేశారు. ఏపీఎం మోయిజ్, సీసీలు విశ్వనాథం, అంజాగౌడ్, స్వరూపరాణి, తదితరులున్నారు.



కామారెడ్డి మండల సమాఖ్య సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం వకుల

'మన ఊరు-మన బడి' పనులు ప్రారంభం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): తాండూర్ హైస్కూల్లో 'మన ఊరు- మన బడి'కి సంబంధించిన పనులను సోమవారం స్థానిక ఎంపీపీ రాజ్ దాస్, జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్ రెడ్డి గ్రామ సర్పంచ్ గంగామణితో కలిసి ప్రారంభించారు. పథకం కింద స్కూల్లో అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్ నిర్మాణంతోపాటు పాఠశాలలో తాగునీటి సరఫరా, ఎలక్ట్రికల్ వర్క్స్, మైనర్ మరమ్మతుల కోసం రూ.కోటి 46 లక్షల నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. పనులను నాణ్యతతో చేయించాలని ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌కు వారు సూచించారు. ఉపసర్పంచ్ అంజయ్య, ఎస్ఎంసీ చైర్మన్ రమేష్, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

దోమకొండ: అంచనూరు గ్రామానికి చెందిన పలువురు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి షబ్బీర్‌అలీ సమక్షంలో వీరు పార్టీలో చేరగా, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఈ సందర్భంగా షబ్బీర్ అలీ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మదన్‌మోహన్ సమక్షంలో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలానికి చెందిన పలువురు యువకులు సోమవారం పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. జలాల్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు మదన్‌మోహన్ చేతుల మీదుగా కండువాలను కప్పుకున్నారు. నాయకులు చెన్న లక్ష్మణ్, ఆరిఫ్ తదితరులున్నారు.



షబ్బీర్ అలీ సమక్షంలో చేరుతున్న యువకులు

బాన్సువాడలో ఇంటింటికి కాంగ్రెస్

బాన్సువాడ: పట్టణంలోని కోటగల్లీ, బీడీ వర్కర్స్ కాలనీల్లో సోమవారం ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే సిలిండర్, పింఛన్లు రూ.4 వేలు, నిరుద్యోగ భృతి రూ.4 వేలు, రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. నాయకులు ఖలేక్, అసద్, మంత్రి గణేష్, తదితరులు ఉన్నారు.



బాన్సువాడలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేత కాసుల బాల్‌రాజ్

రక్షా బంధన్ కానుక

మాచారెడ్డి: మండలంలోని గజ్యానాయక్‌తండా చౌరస్తాలో హెచ్‌పీ వంట గ్యాస్ విజయ ఏజెన్సీ ఆధ్వర్యంలో సోమవారం ఐదుగురు వినియోగదారులకు కుక్ యాప్రాన్, లైటర్‌ను బహూకరించారు. రక్షా బంధన్ సందర్భంగా కానుకలను అందజేసినట్లు ఏజెన్సీ నిర్వాహకుడు హన్మంతరావు తెలిపారు.



కుల సంఘాల భవనాలకు భూమిపూజ



ఎల్లారెడ్డి: పట్టణంలో పద్మశాలి, వంజరి కుల సంఘాల భవనాలకు మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సోమవారం భూమిపూజ చేశారు. 10 లక్షల రూపాయలతో నిర్మించే భవనాలు నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్లకు ఆయన సూచించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు దశరథం, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వంజరి సంఘం నాయకులు బాలకిషన్, కాశీరాం తదితరులున్నారు.

ఈశ్వరీబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో దివంగత మాజీ ఎమ్మెల్యే ఈశ్వరీబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళిత సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందించారు. ఆమె శత జయంతిని పురస్కరించుకుని విగ్రహాన్ని ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని విన్నవించారు. దళిత, అంబేద్కర్ సంఘం నాయకులు శంకర్, ప్రదీప్, దుర్గాప్రసాద్, మహేష్‌బాబు, సురేందర్, రమేష్ తదితరులున్నారు.

దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): సొసైటీలో దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయాలని పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. సోమవారం ఎల్లారెడ్డి సొసైటీలో చైర్మన్ నర్సింలు అధ్యక్షతన పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సొసైటీ సభ్యులకు దీర్ఘకాలిక రుణాలను అందించడంతో పాటు పంట రుణమాఫీ ఒకేసారి అందించాలని అన్నారు. కార్యదర్శి విశ్వనాథం, డైరెక్టర్లు తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

■ నేటి నుంచి రాజరాజేశ్వరి ఆలయ ఉత్సవాలు

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వరి ఆలయ 7వ వార్షికోత్సవ ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. దీనికోసం ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. 29న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున కలశాల ఊరేగింపు, ఆలయంలో పూజలు, 30న పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయిలు, తోట శంకర్‌లు తెలిపారు.

■ శివాలయంలో అభిషేకాలు



నిజాంసాగర్(జుక్కల్): శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని చంద్రమౌళీశ్వరాలయంతో పాటు నర్వ బండలింగేశ్వరాలయాల్లో భక్తులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేకువజాము నుంచి శివాలయాలు అభిషేకాలు, అర్చనలతో కిటకిటలాడాయి.

■ కిటకిటలాడిన సిద్ధరామేశ్వర ఆలయం

భిక్కనూరు: సిద్ధరామేశ్వర ఆలయం శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. వేకువజామునుంచే భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు కామారెడ్డికి చెందిన మాడంశెట్టి అంజనేయులు అన్నదానం చేశారు.

■ శివాలయాల్లో అన్నదానాలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మైలారంలోని రాజరాజేశ్వర ఆలయంలో సోమవారం పలువురు భక్తులు అన్నదానం నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే రాజన్నను దర్శించుకోవడం వేములవాడ రాజేశ్వరుడ్ని దర్శించుకున్నట్లేనని భక్తులు తెలిపారు.

■ పాపనేశ్వర ఆలయంలో..

పెద్దకొడప్‌గల్(జుక్కల్): శ్రావణ మాసం సందర్భంగా పాపనేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే సౌదగర్ గంగారం ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ ఐటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ కాంబ్లే, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాచారం..

■ స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మర్కల్ గ్రామ స్టేజీ వద్ద గల సాంఘిక సంక్షేమ మహిళల గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాధిక సోమవారం తెలిపారు. బి.కామ్(సీఏ)లో 11, బి.కామ్(జనరల్)లో 19, బీఎస్‌సీ(ఎంఎస్‌డీ)లో 14, బీఎస్సీ(ఎంఎస్‌డీఎస్)లో 12, బీఎస్‌సీ(ఎంపీసీఎస్)లో 11, బీఏలో 29 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఇవన్నీ ఎస్సీ కేటగిరిలో మాత్రమే ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు కళాశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

■ డిగ్రీలో మిగిలిన సీట్లకు ఆన్‌లైన్‌లో..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలిన సీట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సోమవారం తెలిపారు. బీఎస్సీలో ఎంపీసీ, ఎంపీసీఎస్, బీజెడ్‌సీ, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బీఏలో హెచ్ఈపీ, ఈపీపీలో ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 3లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

■ బిచ్కుంద డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు కొనసాగుతున్నాయని ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీజెడ్సీ గ్రూపుల్లో అడ్మిషన్లు పొందవచ్చని, 177 సీట్లు ఖాళీ ఉన్నాయని తెలిపారు.

■ నేడు పెన్షన్ పత్రాల అందజేత

ఎల్లారెడ్డిరూరల్/నస్రుల్లాబాద్: ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట మండలాలకు చెందిన దివ్యాంగులకు ఎమ్మెల్యే జాజాల సురేందర్ చేతుల మీదుగా, నస్రుల్లాబాద్‌లో దివ్యాంగులకు అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పెన్షన్ పత్రాలను అందించనున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు, నస్రుల్లాబాద్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం వేర్వేరుగా సోమవారం తెలిపారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్‌లో, నస్రుల్లాబాద్‌లోని రామాలయ కల్యాణ మండపంలో అందించనున్నట్లు వారు తెలిపారు.

■ నేడు బాన్సువాడలో క్రీడా దినోత్సవం

బాన్సువాడ: పట్టణంలోని మినీ స్టేడియంలో మంగళవారం క్రీడా దినోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పంతులు నరేష్ తెలిపారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం పురస్కరించుకుని క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్నామని, బాన్సువాడ, బీర్కూర్, నస్రూల్లాబాద్ మండలాల్లోని క్రీడాకారులకు ఖోఖో పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతున్నారని చెప్పారు.

సంక్షిప్తం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): సోమారం గ్రామంలో సోమవారం ఇద్దరు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కుడుదుల శివరాజుకు రూ.30వేలు, గోపిటి సంగారెడ్డికి రూ.18 వేల విలువ గల చెక్కులను అందజేశారు. సర్పంచ్ చరణ్ రెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

దుప్పట్లు, వంట సామగ్రి..

దోమకొండ: మండల కేంద్రంలో సోమవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వర్షాలకు ఇళ్లు కూలిపోయిన పేదలకు దుప్పట్లు, వంట సామగ్రిని పంపిణీ చేశారు. నాలుగు కుటుంబాలకు వీటిని అందజేసినట్లు రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు బుర్రి రవికుమార్ తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ ఉపాధ్యక్షుడు పున్న రాములు, సభ్యులు పాలకుర్తి శేఖర్, సహదేవ్, బత్తిని సిద్ధరాములు పాల్గొన్నారు.

తాడ్వాయిలో హరితహారం

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో సోమవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శబరి మాత ఆశ్రమం సమీపంలో కామారెడ్డి -ఎల్లారెడ్డి ప్రధాన రహదారి కిరువైపులా వివిధ రకాల మొక్కలను నాటారు. సర్పంచ్ సంజీవులు, వైస్ఎంపీపీ నర్సింలు, ఎంపీడీవో రాజ్ వీర్, ఎస్సై ఆంజనేయులు, కార్యదర్శి బాలు, టెక్నికల్ అసిస్టెంటు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్‌దాని తండా బృహత్ ప్రకృతి వనంలో..

బాన్సువాడ రూరల్: జుక్కల్‌దానితండా శివారులోని బృహత్ ప్రకృతి వనంలో సోమవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కలను నాటారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఏపీవో మల్లేష్ పనులు పర్యవేక్షించారు.

రైతులకు రుణాలు అందించాలని వినతి

రాజంపేట: మండల కేంద్రంలోని సొసైటీ పరిధిలోని రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయాలని కోరుతూ కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో వినతి పత్రం అందజేసినట్లు రాజంపేట సొసైటీ చైర్మన్ నల్లవెల్లి అశోక్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సత్కరించినట్లు పేర్కొన్నారు.

అన్నారం తండాలో కొనసాగుతున్న వైద్య శిబిరం

రాజంపేట: అన్నారం తండాలో సీజనల్ వ్యాధులు ప్రబలడంతో సోమవారం కూడా ప్రత్యేక శిబిరాన్ని కొనసాగించారు. తండాలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్యులు రాజశేఖర్, కరుణాకర్, సింధు, ప్రసన్న, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జెడ్పీ మాజీ చైర్మన్‌కు సన్మానం



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్‌లో సోమవారం జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజును పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. జేపీఎస్‌లుగా నాలుగేళ్ల సర్వీసును పూర్తి చేసుకొని గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా ఉత్తర్వులు అందుకున్న కార్యదర్శులు మాజీ జెడ్పీ చైర్మన్‌ను కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ నాయకులు దఫేదార్ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.